The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

103351

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

హైదారాబాదు, (దక్కన్.)
GOLCONDA PATKIKA
HYDERABAD, (DN.)

ఒకవారము తరువాత ప్రాతపత్రికకోరిన యెడల పంపబడదు.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ ఆంగీరసనామ సం॥ కార్తీక బ॥ ౩ బుధవారము 16-11-32 { సంచిక ౫౩

జర్మనీ పరిస్థితులు

జర్మనీ ఛాన్సెలరగు వాన్పేపను గారు ప్రష్యాలో ఒక కమీషనరుగారిని స్వయముగా నియమించినదియు, ఇట్టి ప్రజాభిప్రాయమునకు విరుద్ధముగ ఫెడరలు ప్రభుత్వమువారు ప్రష్యా ప్రభుత్వమునందు ప్రవేశించుట జర్మనీ రాజ్యాంగ చట్టమునకు విరుద్ధమని లీప్జిగ్ సుప్రీము కోర్టువారి యెదుట కేసుచేయగా, సుప్రీము కోర్టువారు అది సరియైనదేయని నిర్ణయించుటయు ఇంతకుముందే గోలకొండపత్రిక చదివినవారికి తెలిసి యుండును. అక్టోబరు ౨౮ వ తేదినాడు జర్మనీ మంత్రులలో నొకరగు బేరన్ వాన్ గ్వేలుగారు పత్రికా విలేఖరులకు జర్మనీప్రభుత్వ మవలంబింపదలచిన పద్ధతిని దెల్పెను. ఈపద్ధతి ప్రవేశపెట్టినచో జర్మని పార్లమెంటగు రీచ్‌స్టాగులో ప్రభుత్వమువారి మెడల ప్రజాప్రతినిధుల అసమ్మతి దెల్పినను, ప్రభుత్వమంత్రులు రాజీనామా నివ్వవలసిన యవసరముండదు. ఇంటిపెద్దలకు, పురుషులైనను, స్త్రీలైనను, సాధారణమైన వోట్లకంటె యెక్కువ వోట్లిచ్చుటకు అధికారమువచ్చును. ౨౫ ఏండ్లకు లోబడినవారు వోటిచ్చుట కర్హులుకారు. రీచ్‌స్టాగులో యిపుడున్న చిన్నచిన్న రాజకీయ పక్షములణచివేయబడును. జర్మనీ ప్రెసిడెంటులగు వాన్ హిండెన్‌బర్గుగారును, వాన్పేపను గారును ప్రష్యాలో కమీషనరును పర్పరచుటకు పూర్వము ప్రధానమంత్రిగా నుండిన హెర్ బ్రౌనుగారును పరస్పరము సంప్రదించిరి. తత్ఫలితముగా హిండెన్‌బర్గుగారు ప్రష్యాలో ఫెడరలు ప్రభుత్వము యొక్క అధికారమును బలపరచు కొన్ని సంస్కరణములను ప్రవేశపెట్టవలచి,బ్రౌనుగారికి తెలిపిరి. బవేరియను ప్రభుత్వమువారు యిది రాజ్యాంగ చట్టమునకు విరుద్ధమని ఆనూతన పద్ధతిని తిరస్కరించిరి సుప్రీము కోర్టువారు ప్రష్యా మంత్రుల తరఫున ఫెడరలు కౌన్సిలునందు ప్రతినిధు లుండుటకు నిరాకరింపలేదు గాన బవేరియా ప్రతినిధులును వేడను ప్రతినిధులును కలిసి ఫెడరలు కౌన్సిలు సహాయముతో పేపనుగారి పద్ధతిని ప్రతిఘటింప వచ్చు ననుకొనబడెను. కాని తర్వాత ఫెడరలు ప్రభుత్వమువారు క్రొత్త పద్ధతిని ప్రష్యాలో ప్రవేశపెట్టినటుల డిక్రీనిచ్చిరి. ఈ డిక్రీలో మంత్రులవిషయ మేమియు చెప్పలేదు.

తరువాత ప్రష్యాలో కమీషనరు ప్రభుత్వము వారు స్థానికసంస్థలలో వ్యయము నెక్కువ చేయునట్టిగాని ఆదాయమును తగ్గించునట్టిగాని తీర్మానములు నిరాకరింపబడునట్లు ఆజ్ఞాపించిరి మరియు స్థానిక సంస్థల యధికారుల నెంతవరకు తగ్గింపవచ్చునో అంతవరకు తగ్గించునట్లు మరియొక ఆజ్ఞచే స్థానిక సంస్థలను ప్రభుత్వమువారు నిర్బంధించిరి

— —

జర్మనీ యెన్నికలు

జర్మనీ పార్లమెంటుకు రీచిస్టాగునకు సభ్యుల నెన్నుకొనుట ఎప్పటివలెనె తీవ్రముగా నుండునని యు కొట్లాటలు రక్త ప్రవాహములు యేర్పడునని యు తలచి హిండెన్బర్గుగారు ముందుగానే ఎన్నికల దినములలో అనగా నవంబరు ౭ వ తేది మొదలు ౧౯ వ తేదివరకు ఏలాంటి రాజకీయ సభలను బయటగాని యిండ్లలోగాని జరుపకూడదని శాసించిరి మొత్తముమీద యెన్నికలు కొంచెము శాంతముగానే జరిగెను

ఎన్నికల ఫలితములు ఈ క్రింది విధమున నుండెను

ప్రభుత్వ ప్రతికూల పక్షములు ౪౦౬ స్థానములను ౩౦౦ లక్షలకుండి నియోజకుల సహాయముతో సంపాదించెను. ప్రభుత్వానుకూల పక్షములు ౮౦ లక్షల మంది నియోజకుల సహాయముతో ౮౮ స్థానములను పొందెను హిట్లరుపక్షమువారు, సోషలిస్టులును సెంట్రిస్టులును గవర్నమెంటుకు ప్రతికూలురు నేషనలిస్టులు పీపుల్స్ పార్టీవారును గవర్నమెంటుకు అనుకూలురు, స్థాన వివరము ఈ క్రింది విధముగా నున్నది

హిట్లరుపక్షమువారికి	౧౯౬
సోషలిస్టులకు	౧౨౧
కమ్యూనిస్టులకు	౧౦౦
సెంట్రిస్టులకు	౭౦
జర్మన్ నేషనలులకు	౫౧
ఇతరపక్షములకు	౪౭

నియోజకులలో ౧౦౦ కి ౮౦ మంది తమ యధికారమును వినియోగించినారు ముందు ౧౦౦ కి ౮౩ మంది వినియోగించియుండిరి మునుపటి యెన్నికల తర్వాత యెక్కువ వ్యవధిలేక యీ యెన్నికలు జరిగినందున అనుకున్నవారికంటె యెక్కువమంది నియోజకులు తమ యధికారమును వినియోగించక పోయినవారికంటె యీ సారి హిట్లరుపక్షమువారికి ౩౫ స్థానములు తక్కువ అయ్యెను ఈ స్థానములన్నియు పేపనుగారికి అనుకూలురగు నేషనలిస్టులకు చెందెను సోషలిస్టులకు ముందటికన్న ౧౨ మాత్రమే స్థానములు తగ్గెను ఈ రెండు పక్షముల తరువాత పెద్దపక్షము అగు కమ్యూనిస్టు పక్షమునకు ౧౧ స్థానములు ముందటికన్న ఎక్కువ అయ్యెను సోషలిస్టుల నష్టము కమ్యూనిస్టులకు లాభమయ్యెను పోయినసారి హిట్లరుపక్షమువారును సెంట్రిస్టులును కలిసి ప్రభుత్వమును ఓడింపగల్గుచుండిరి, ఇప్పుడది సాధ్యముకాదు ఎందువల్లనన్న ప్రభుత్వ ప్రతికూలురందరు ఒకటిగా చేరిననేగాని యిప్పుడు ప్రభుత్వము నోడింపజాలరు అయితే ప్రతికూలపక్షముల కుండు తీవ్ర భేదములు వారి నొకటిగా చేయనీయవు. అందువలన హిట్లరుపక్షమువారు పేపనుగారితో సంప్రదించుటకు సమ్మతించిరి ఈ సంప్రతింపుల ఫలితముగా పేపను ప్రభుత్వమువారు మరికొన్ని యితర పక్షముల ప్రతినిధులనుకూడ ప్రభుత్వమునందుంచుటకు ఒప్పుకొనిరి

అంతర్జాతీయ శాంతి నగరమున అల్లరులు

నవంబరు ౯ వ తేదినాడు జనీవాలో సోషలిస్టులకు ప్రతికూలురు ఒక సభ చేసిరి. దానికి సోషలిస్టులను రానీయలేదు సోషలిస్టులు బలవంతముగా దూరిపోవుటకు యత్నించిరి అందువల్ల అల్లరిప్రారంభమై పెద్దదయ్యెను సిపాయీలు ప్రవేశించి కాల్చవలసి వచ్చెను అందువల్ల ౮ మంది చనిపోయిరి ౪౧ మందికి గాయములు తగిలెను ముగ్గురికి తీవ్రగాయములు, బ్రతికే ఆశ లేదు గాయములు తగిలినవారిలో ౧౫ మంది సిపాయీలు ఇది రాత్రి జరిగెను, తెల్లవారువరకు అల్లరులు ఆగలేదు

స్విస్ సోషలిస్టు పార్టీవారు కాల్పుల వలన కొందరు చనిపోయినందుకు నష్టపరిహారము నివ్వవలెననియు వెంటనే సేనల నగరము నుండి తీసివేయవలెననియు, కాల్చినవారిని శిక్షింపవలెనని యు ప్రభుత్వమువారి నడిగిరి

అధికారులు బహిరంగసభలను నిషేధించినను ౯ వ తేదినాటి కాల్పులను దూషించుటకై వీధులలో సభ జరిగెను పనివాండ్రనేతలు వచ్చిరి సభలను ఏమగొట్టుటగాని ఎవరినైన అరెస్టుచేయుటగాని జరుగలేదు

౧౦ వ తేదినాడు రాత్రి సోషలిస్టు నాయకుడగు నికోలను అరెస్టుచేసినందున పనివాండ్ర సిండికేటువారు ౨౪ గంటలు సమ్మె కట్టుటకు పనివాండ్రకు తెల్పెను

కాల్పులవలన చనిపోయినవారిని అంత్య సంస్కారములకై కొనిపోవునపుడు సోషలిస్టులు తదితరులు వేనకువేలుగూడి కేకలువేసిరి కాని అల్లరులు జరుగలేదు ఈసందర్భమున పనివాండ్రు సమ్మెకట్టవలసినదిగా క్రేస్తవ యూనియనువారు కోరియుండినను అల్లరులు జరుగలేదు

౧౨ వ తేదినాటి రాత్రి అల్లరులు జరుగలేదు సేనలు వారి స్థానములకు పోయెను అల్లరిచేసినవాండ్రు వర్షమువల్ల యిండ్లలోనే యుండిరి అల్లరిచేసినవాండ్రలో యువకులైన విద్యార్థులును ఎక్కువగా నుండిరి

౧౩ వ తేదినాడు పరిస్థితులు మారసాగెను వెలేనుండి రెండు క్రొత్త సేనలు వచ్చెను జనీవావారు వెలేవాండ్లను తిట్టుటకు మొదలుపెట్టిరి ఇంతలో అల్లరి జరుగగా పోలీసువారు కత్తులను లాగి బయటివారిని తరిమివేసిరి

మొగలాయి కథలు

కిచిడీ భోజనార్థం అయరంపటాట్టోపు

[illegible] మయరంపటాట్టోపు అనగా చిబట్టుకోసం ఒక సన్యాసి సంసారి అయిన కథ అందరికీ తెలుసును. ఇప్పుడు అట్లాంటిదే నిజంగా జరిగిన కథ వకటి మనవిచేస్తాను. సుల్తాన్ సికిందరుషా రాజ్యంచేస్తూవుండే కాలంలో [illegible] పట్నంలో ఖానిజహాన్ లోడీ అనే సర్దారు అధికారం చెలాయిస్తూవుండేవాడు. [illegible] చాలా [illegible]. తా నిచ్చిన ఇనాములు ఎప్పటికీ [illegible] ఉంచేవాడు. అడిగితే లేదనేవాడు కాడు. [illegible] సరసుడు కూడాను.

ఇట్లావుండగా ఒకనాడు [illegible] దర్వేష్ అని [illegible] వకడు ఆయన దగ్గరకు తెల్లవారగానే పోయి సలాము చేసి పేషీలో నిల్చున్నాడు. సర్దారు ఖానిజహాన్ గారు వాడిని ఎగాదిగా చూచి «ఏమి యింత ప్రొద్దుటనే దయచేసినావు» అని అడిగినారు [illegible] మియా యిట్లన్నాడు.

«హుజూర్. నాకీనాడు కిచిడీ తినాలె ఖ్యాలు వచ్చింది. మా యింట్లో [illegible] తయారు [illegible]. అందుచేత మీ యింట్లో తినాలె అని వచ్చి నాను.» ఖాను యిట్లన్నాడు. «మౌలానా! మా యింట్లో కిచిడీ చేయరు. కాని వేరే మంచి మంచి పదార్థాలు బిర్యాని, పొలావు, ఖుర్మా, [illegible]మా, [illegible], షికంపూరీ, కావలసినవన్నీ వున్నవి. బాగా తినవచ్చును»

మియా:-«నాకు కిచిడీ కావాలా»

ఖాన:-అయితే యిప్పుడే తయారు చేయిస్తాను. కొంచం సబర్ చేయి.

మియా:-నాకు ఇప్పుడే కావాలె.

ఖాన:-అంతవరకు నీకేమేమి కావాలనో బజారు నుండి తెప్పిస్తాను. అవి తింటూవుండు. అంతలో కిచిడీ తయారగును.

మియా:-సరే ౧౦ టంకాలు యిప్పించు నేనే తెప్పిస్తాను. కావలసిన సామగ్రి. అదే ప్రకారము ౧౦ సొన్నా టంకాలు తెప్పించినాడు. మియాసాబు వాటిని తీసికొని జోబిలో వేసుకొన్నాడు. కిచిడీ తయారుఅగుతూ వున్నది. కొంతసేపు అమాటయీ మాట చెప్పినాడు. కిచిడీ తయారైంది. మియాసాబు అన్నాడుకదా «నాకు టంకాలతోనే కడుపునిండింది. యిప్పుడు నా కడుపు బరువైంది. యేలాగ నాయింటికి పోవాలె»

ఖాన -సరే నాతబేలాలలో మంచిగుర్రం ఖాసా గుర్రం తెప్పిస్తాను దానిపైన యెక్కిపో

మియా -సరే తెప్పించండి

సైను వకడు గుర్రంపై సమ్మా వేసుకొని పెద్దగుర్రం వకటి తెచ్చినాడు

మియా -హుజూర్! దీనికి జీను లేదు బరువు కడుపు దీనిపై యెక్కి జారి క్రిందపడితే యెవరికపకీర్తి చెప్పండి

జీన కూడ వచ్చింది

మియా -సర్కార్ యీగుర్రం నేనెక్కితే, తర్వాత నా దగ్గరనే వుంచుకోవలెనా లేక మళ్లీ సర్కారువారికి వాపసు పంపవలెనా

ఖాన -నీవే వుంచుకో.

మియా:-అయితే దీన్ని దాష్ట చేసేదానికి నాతో అయితుందా?

ఖాన:-ఒక సైసునిస్తాను తీసుకవెళ్లు వానిజీతము కూడా నేనే యిస్తానులే.

మియా:-అయితే హుజూర్ గుర్రం మామూలు దాన తింటుందా? ఏమేమి దీనికి పెట్టాలో తెలుపండి.

ఖాను:-ఏమీ లేదు. [illegible] యివి దినమూ రెండు పూటల [illegible].

మియా:-అట్లైతే నాకొక తీసివస్తైతే! నాకే [illegible] లేకుంటే [illegible] కేడ్ లేనాలె

ఖాన:-సరే అనికూడ నేనే సర్ బరాహి చేస్తాలే వోయి! ఫికర్ చేయకూ!

మియా:-సర్కార్. [illegible]! యీ సద్దూ, జీను చినిగిపోతే యెట్లా అని సందేహం.

ఖాన:-అవి నేనే యిస్తానులే. యింకేమి సందేహము.

మియా:-యింకేసందేహం లేదుగాని వకటే సందేహము వున్నది. ప్రతి [illegible], [illegible], [illegible], [illegible] రికి [illegible] నౌకరీని సంపనలేరుకదా [illegible] అయాసమే మీకు [illegible] అప్పుడు [illegible] అందుచేత నాకొక [illegible] వ్రాసిస్తే బాగావుంటుంది. ఖాను [illegible] నవ్వుతూ సరే అని సంవత్సరానికి ౧౦౦ [illegible] మొహరీలు [illegible] బహదూర్ జిల్లాలోనిది మియాగారికి [illegible] యిచ్చినాడు.

అక్కడికి మియా [illegible] తీరలేదు. ఇట్లాఅన్నాడు. «[illegible] నెలలీ! యింక [illegible] బాతో [illegible] [illegible] సర్కా[illegible] [illegible] నచ్చినా [illegible] నాదగ్గర వుంటగా [illegible] ఖాను [illegible] యియాలకు [illegible] వ్రాసి యిచ్చినాడు.

మియా [illegible] లాపటలపై [illegible] హుజూర్ ఖానిజహాన్ గారిని ప్రశంసిస్తూ సెలవు తీసికొని వెళ్లినాడు.

[illegible] ఆ నాటినుండి, [illegible] తో [illegible], అప్పటినుంచే హిందూస్థానములో కిచిడీ ప్రఖ్యాతి మొదలైనది.

(ఇది [illegible] నాలుగ్యా[illegible] పుట [illegible] సంగ్రహింపబడినది)

తక్కువ ధరలకు

యెక్కువ వెలగల వస్తువులు!


యెడ్సు వస్త్రములు యంత్రశాలలలో నేయబడి అచటనుండి నేరుగా చిల్లర అంగళ్లకును, స్టాకులకు [illegible] పంపబడుచున్నవి. ఈపద్ధతివలననే [illegible] వేటికిలేని నెలలు యెడ్సువస్త్రములకుండుట సాధ్యమగుచున్నది.

[illegible] పనిచేయుటవలన కలుగులాభము [illegible] మీరు పొందుదురు. ఇంతకుముందు మధ్యస్థులకు పోవుచుండిన గొప్పగొప్ప లాభములు యిప్పుడు మీకు వచ్చును.

అవి ధరలు అంతతగ్గియుండుటకు కారణము,


[illegible] స్టాకులలో [illegible] పద్ధులు ఉన్నవి. వాటిలో మేము ప్రత్యేకముగా [illegible] స్టాకు [illegible] సరకులన్నిటియొక్క నిజమైనవిలువలు [illegible] ఆశ్చర్యమును కలిగించును.

(క్రింద వేసినధరలు హోలీసిక్కా)




కోటుగుడ్డలు

అన్నిరకముల సరకులు. దిట్టమైనగుడ్డలు అనేకతరహాలు గానున్నవి. పలువిధముల రంగులుగలవి. [illegible] వికారముగా నలిపోవును. హాయికలిగించును. [illegible] రంగుపోని ఇటువంటికోటుల [illegible] సాధారణముగా గంక [illegible] అమ్ముచున్నారు అయినప్పటికిని యీకోటులు గంక [illegible] తక్కువ వెలకుండి యివ్వబడుచున్నది



షర్టుగుడ్డలు

క్రొత్త రకములలో అందమైన సరకునీకొటుకంటదికా [illegible] అటువంటిది దొరకును. గంకి [illegible] నుండి ఇటువంటివెల మరియెక్కడను దొరకదు



కిటికీగుడ్డలు

కిటికీగుడ్డలను, సామానులను [illegible] ఇంకను ఇతరమైన వాటికిని. ఎండకు [illegible]. గ్యారంటీ [illegible] గజము [illegible] గజము [illegible]

యెడ్సు వస్త్రముల తక్కువధరలవలన లాభము పొందుడు

EDSU Fabrics

యెడ్సు వస్త్రములు అల్లాఉద్దీన్ బిల్డింగ్, పత్తరుగట్టి, హైదరాబాద్.

గోలకొండ పత్రిక

అంగీరసనామసం॥ కార్తిక బ॥ ౯

బుధవారము

జగదీశ్వర గ్రంథాలయోద్ధరణము

జగత్యాలయందు పూర్వము జగదీశ్వర గ్రంథాలయమను నొక గ్రంథాలయ ముండెను. స్థానికుల పోషకుల శ్రద్ధ క్రమముగా సన్నగిలుటచే ఆగ్రంథాలయముకొంత కాలమైన తరువాత మూతబడెను. గ్రంథాలయము పుస్తకములన్నియు బంధితములై అప్పటినుండి ఒక వర్తకుని యింటిలో నుండెను. ఇప్పుడా గ్రంథాలయమును మరల ఉద్ధరించుట ప్రశంసనీయము.

జగదీశ్వర గ్రంథాలయము స్థానికుల యుశ్రద్ధ వలన సాగక నిలచియుండెనని మాటకు మేమెంతయు చింతించెదము. గ్రంథాలయముల వలని వివిధోపయోగముల నెరింగినవారగుచో స్థానికులా గ్రంథాలయమును క్షీణదశకు రానిచ్చియుందురని తలంచుటకు మేము సాహసింపము. ఒకవేళ పరాంగరమే తప్పుముగుచో మరియొకసారి పునరుద్ధారిత గ్రంథాలయమునకు చింతనీయదశ రాకుండునట్లు స్థానిక పోషకులు సర్వవిధముల యత్నింతురని నమ్మెదము.

యావజ్జీవము గురుమూలమున శిష్య సభ్యసించుట అసంభవము. కావున చిన్నప్పుడు విద్యాభ్యాసము చేసిన కాలము సంపాదించు కాలములో గ్రంథాలయముల మూలముగ తమ జ్ఞానము వృద్ధి జేసుకొనవచ్చును. జ్ఞానమువలన ప్రపంచమందు మనుష్యుడు అనేక దుఃఖములు తొలగును. ప్రపంచమున అనుభవించుచున్న యనేక కష్టములకు అజ్ఞానమే నిదానమని డాక్టరు యింజి మొదలగు నవీనపండితులు నిర్ణయించియున్నారు. జ్ఞానమన సాహిత్యమునకు సంబంధించినదే గాదు. ఏవిషయమునందైనను సత్యమును తెలిసికొనుట జ్ఞానమే. అన్నివిషయములను బోధింపగల గురువులందరు ఒక్కయూరిలో లభింపకపోవచ్చును. అన్నివిషయముల బోధించు గ్రంథములు ఒక్కయూర నుండుట అసాధ్యము కాదు.

ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు రోజురోజునకు మారుచున్నవి. ఎప్పటి పరిస్థితుల నప్పుడు కనుగొనవలసిన యావసరము ప్రతివానికిని గలదు. ఎట్లన ప్రపంచమందలి దేశములన్నింటికిని పరస్పర సంబంధ మెక్కువయగుచున్నది. దేశములలోని వివిధ సంఘములకును సంఘములలోని వ్యక్తులకును సంబంధము అంతకంతకు గట్టిదగుచున్నది. ఒకబండికి కట్టబడిన ఒకయెద్దుయొక్క గతిమీద రెండవదానిగతి యెట్లు ఆధారపడియుండునో అట్లే యీకాలమున ఒకరాజ్యముయొక్క సుఖాసుఖములు మరియొకరాజ్య పరిస్థితులమీదను, ఒకసంఘముయొక్క బాగోగులు మరియొక సంఘముయొక్క దశమీదను ఆధారపడియున్నవి. కాబట్టి తనమేలుకైనను యితరులను గురించి తెలిసికొనవలసియుండును. గ్రంథాలయముల యందు యిట్టి తెలుసుకొనవలసిన నూతన విషయములను తెల్పు వివిధవార్తా పత్రికలును దేశచరిత్రములును సుఖముగా లభించును. ప్రతియొక్కరును ప్రతివార్తాపత్రికను తెప్పించుకొనుట అలవికానిది. అయినను ప్రతివాడు తనకు ముఖ్యమగు దానిని ప్రత్యేకముగ తెప్పించుకొనుచు యితర పత్రికల విషయములను మరికొందరితో కలసి ఆ పత్రికలను తెప్పించి తెలుసుకొనవచ్చును.

ఇట్లు కొందరి యైకమత్యముచే, గాని గ్రంథాలయము నడువదు గావున గ్రంథాలయములు ఐకమత్యబుద్ధిని విశాలము చేయుటకును స్థిరము చేయుటకును అవకాశము నిచ్చునవియై యున్నవి. పరసంఘములయొక్కయు పరదేశములయొక్కయు యథార్థపరిస్థితులను ఆచారములను గ్రంథాలయములయందు సులభముగా తెలుసుకొనుటచే హృదయమందు అసహనభావము నశించి విశాలత యేర్పడును. ఇంతియగాక చిరకాలము జీవన యాత్రయందు గడిపి అలసినవారికి గ్రంథాలయము సద్విశ్రాంతి స్థానము. ఇన్ని యుపయోగములుగలది గ్రంథాలయము.

ఇట్టి గ్రంథాలయములు ప్రతి గ్రామమందును ప్రతి పట్టణమునందును ఉండవలసిన దినములలో జగత్యాల గ్రంథాలయమును చందాల సహాయముతోను; విరాళముల మూలముగను పునరుద్ధరించుటకు మొదట యత్నించిన శ్రీయుత ఉన్నవ వేంకటరామయ్యగారు కేంద్రసంఘ ప్రచారకులును విరాళదాతలును అభినందనీయులు. వీరి సహాయమువలనను, గ్రంథాలయ కార్యనిర్వాహకుల శ్రద్ధవలనను జగదీశ్వర గ్రంథాలయము ఇప్పుడైనను క్రమాభివృద్ధి పొందుగాక!

స్వరాజ్యాందోళన పరిస్థితులు

ఆరాంబాగువార్ కౌన్సిలు సభ్యరాలని యొక స్త్రీని నల్లమందు దుకాణమును పికెటు చేయునపుడు అరెస్టుచేసిరి.

బెల్గాంమాలో రహస్య కాంగ్రెస్ శిబిరమును సోదాచేసి ౫గురు వాలంటీర్లను అరెస్టుచేసిరి.

కలకత్తా గ్రేవీఖిలో ఊరేగింపు చేసినారని ౮ గురు కాంగ్రెసు ప్రచారకులకు ౪ మాసముల చొప్పున శిక్ష విధించిరి.

కాన్పూరు డెహ్రాడూన్ కుట్రకేసు సందర్భమున సి, ఐ, డి, గారు నిసావర్ గ్రామములో తాళమువేసియున్న ఒకయింటిని సోదాచేసిరి. ఒక రివాల్వరు నాటు తుపాకి దొరకెను, జిల్లాయందంతటను సోదాలు జరిగెను.

ఆగస్టు నెలయందు మద్రాసులో పికెటింగు చేసినందుకు అరెస్టు చేయబడిన ముగ్గురు వాలంటీర్లు నవంబరు ౯ వ తేదిన విడుదలచేయబడిరి.

తిరుచునాపల్లి చెరసాలలో శిక్ష ననుభవించుచున్న ఒక కాంగ్రెసువాది రక్తభేదులవల్ల చనిపోయెను.

మధుర మేజిస్ట్రేటుగారు నైలునాసిన ౬ గురు వాలంటీర్లకు ఖైదు శిక్షను జరిమానాను విధించిరి.

మిడ్నపూరు జిల్లాలోని మల్లబార్ కాంగ్రెసు సంఘము అక్రమసంఘమని ప్రకటింపబడినది.

సంయుక్త రాష్ట్రములలో యునోజిల్లా సభా సందర్భమున అధ్యక్షుడును, ౧౨ మంది శాంతి సైనికులును అరెస్టు చేయబడిరి.

లక్నోలో కాంగ్రెసు బులెటన్లను పంచిపెట్టినందుకును, కోర్టుపై జాతీయ పతాకమును పెట్ట యత్నించినందుకును, ౧౦ మంది శాంతి సైనికులు, వారియధ్యక్షుడు అరెస్టుచేయబడిరి.

గాంధిదినమున అరెస్టుచేయబడిన అబ్బులు అజ్జుగారు నవంబరు ౯ వ తేదినాడు ౨ వారములు శిక్షింపబడిరి.

కేనరిగడు తాలూకా అడవి సత్యాగ్రహసందర్భమున అరెస్టుచేయబడిన డిక్టేటరున్ను మరి ౫ గురున్ను, వారిలో యిద్దరుతప్ప. ౪ నెలలు కఠిన శిక్ష విధింపబడిరి,

విజయనగరములో ఉత్సవము చేయదలచిన యిద్దరు అరెస్టు చేయబడిరి.

కాంగ్రెసు ఉద్యమములో పాల్గొనరాదనియు ప్రతిదినమును సాయంత్రము పోలీసు స్టేషనులో హాజరు చెప్పుతుండవలెననియు ఒక కాశీ విద్యాపీఠ విద్యార్థికి నోటీసు యీయబడెను. విద్యార్థి అందులకు నిరాకరించెను.

బొంబాయిలో పికెటింగు చేసినందులకు నవంబరు ౧౦ వ తేదినాడు ౪ గురు శాంతి సైనికులు ౬ నెలలు ఖైదు ౨౦ రూపాయలు జరిమానాయున్ను విధింపబడెను, నిషిద్ధలవణము చేసినందుకు యిద్దరు అరెస్టుచేయబడిరి, నుండుల దుకాణమున్న ౭ గురు, సైకిళ్ల దుకాణమున్న ఒకరు, ధాన్యపు దుకాణమువద్ద ముగ్గురు పికెటర్లు అరెస్టు చేయబడిరి.

కరాచీ కాంగ్రెసు ప్రముఖులగు సైత్‌రామగారు బొంబాయిని ౨౪ గంటలలో వదలవలెననియు ప్రతిరోజున్ను హైదరాబాదు (సింధు) పోలీసులవద్ద హాజరు చెప్పుకొనవలెననియు ఉత్తరువు చేయబడెను.

హీలరాంభట్జి వంగరాష్ట్ర అధ్యక్షుని క్రింద అరెస్టు చేయబడెను

మిడ్నపూరుకు మరి ౧౦౦ మంది సైనికులదళముగా పంపబడిరి.

రామకృష్ణపూర్ ప్రాజకీయసభ జరిపినందుకు ౧౪ గురు ప్రతినిధులు అరెస్టు చేయబడిరి. ఇద్దరు పురుషులకు ఇద్దరు స్త్రీలకు ౨౫ రూపాయలు జరిమానా లేక ౬ వారములు శిక్షయు ముగ్గురికి ౬ మాసములు శిక్షయు విధింపబడెను.

నవంబరు ౪ వ తేదినాడు బొంబాయిలో బొంబాయి లో సప్తాహము జరుపుచుండగా బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘముయొక్క ౭౫ వ అధ్యక్షుడుగ సంబంధించిన అధ్యక్షుడును కార్యదర్శియు మరి పదిమంది వాలంటీర్లను అరెస్టు చేయబడిరి. సభికులలో ఇద్దరు కాంగ్రెసు జయధ్వానములు గావించినందుకు అరెస్టుచేయబడిరి. బొంబాయి రాష్ట్ర మేజిస్ట్రేటు ౭ మంది పికెటర్లకు ౬ నెలలు కఠిన శిక్ష, చెరి ౫౦ రూపాయలు జరిమానా విధించెను.

సూరతునందు చట్టవిరుద్ధమగు చర్యలు గావించు కాంగ్రెసుప్రచారకులకు ఎవరును యిండ్లు బాడుగ కియ్యరాదని జిల్లామేజిస్ట్రేటుగారు ప్రకటించి హెచ్చరించిరి.

సాదరు సబ్ డివిజనల్ ఆఫీసరుగారి కోర్టుఆవరణములో హూగ్లీ జిల్లా రాజకీయ మహాసభలో అధ్యక్షుడుపన్యసించి తీర్మానములు గావించునంతలో పోలీసువారువచ్చి సభను చెదరగొట్టి సభాధ్యక్షుని సన్నాహ సంఘాధ్యక్షుని మరి ౧౨ మందిని అరెస్టుచేసిరి.

బెంగాలు క్రిమినలు లాసవరణచట్టము క్రింద కలకత్తా కార్పొరేషను పాఠశాలయందొక ఉపాధ్యాయుడును ఒక క్లీడరును అరెస్టుచేయబడిరి.

ఢిల్లీలో చాందినిచౌకువద్ద గాంధి దినమునాడు ఒక ఊరేగింపు బయలుదేరి క్లాకుటవరుదగ్గరకు వచ్చునప్పటికి పోలీసువారు అడ్డగించి యిద్దరిని అరెస్టుచేసి మిగతవారిని లాఠీలతో చెదరగొట్టిరి. సాయంకాలము జరుగనున్న ఒక ఊరేగింపును పోలీసులు జరుగనియ్యలేదు.

బొంబాయిలో ఆకస్మాత్తుగా సోదాలను చేసి సి. ఐ. డి. వారు ౯ మందిని అరెస్టుచేసిరి. వారు రహస్యముగా కాంగ్రెసుపనులను జేయుచున్నారని తెలుపబడెను.

[illegible] రవ తేదినాడు [illegible] లంగర్లు [illegible]

[illegible] ఒక [illegible] తేదీన పూర్తి [illegible] ఆరస్టు అయిన [illegible] రూపాయలు [illegible]

[illegible] శాస్త్రములు [illegible] పోలీసువారు [illegible]

[illegible] తేదినాడు [illegible] యుద్ధము ఆరెస్టు [illegible]

[illegible] లో [illegible] దేశ [illegible]

[illegible] ప్రవేశించినదని [illegible] లేదు [illegible]

శ్రీమతి [illegible] కలకత్తా [illegible]

నవంబరు [illegible] తేదినాడు [illegible] శిక్షింపబడిరి

—

లక్ష్మణరాయ పరిశోధక మండలి

—

[illegible]

వరంగల్లులో [illegible] శ్రీ శేషాద్రిరమణకవులు [illegible] గోలకొండపత్రిక ౧౦ [illegible] ప్రకటించి యున్నారు. ఈ లేఖయందు ఈ శాఖయొక్క కార్యక్రమమును నిరూపించినారు. దాని కార్యస్థాన నిర్ణయమును గూడ చేసియున్నారు.

శ్రీ శేషాద్రిరమణకవులు ఉత్సాహ పూరితులగు పరిశోధకులగుటచే పరిశోధన నొనర్చినామనకు దోహదమిచ్చునవియని వారుతలంచు కార్యక్రమమును మామండలి పక్షమున మామండలితో సంబంధించిన విషయములను ప్రకటించుచుందురు. యథార్థమేమన వరంగల్లు శాఖమీయమైమండలివారితో ఏవిధమైన వ్యవహారము జరిగియుండలేదు. అదిజరుగనిదే ముందుగా పత్రికలో ప్రకటించుట వ్యవహార పద్ధతిగా కాన్పించదు. పై విషయము అలోచనలోనికి వచ్చినప్పుడు మండలివారు నిర్ణయించిన కార్యక్రమమును మండలివారే ప్రకటించగలరు. కనుక పొరపాటు కలుగకుండుటకై ఈ సంగతి పత్రికాముఖమున ప్రకటించ వలసి వచ్చినది.

మాడపాటి హనుమంతరావు,
కేంద్రసంఘ కార్యదర్శి,
ఆదిరాజు వీరభద్రరావు,
మండలి కార్యదర్శి.

ఆదిహిందూ సాంఘిక సేవాసమితి భవనములో

సత్యనారాయణకథా కాలక్షేపము

—

౨౦ నవంబరు ౧౯౩౨ ఆదివారము పగలు ౧౨ గంటల నుండి భజన ప్రార్థనోపాసన సాయంత్రము ౪ గం॥ నుండి శ్రీ సత్యనారాయణ వ్రతోత్సవము [illegible] దేశభక్త వామనరావు [illegible] గారి [illegible] జరుగును [illegible] అభిమానులు [illegible] విచ్చేసి కథా శ్రవణము గావించి తీర్థ ప్రసాదము గైకొందురని ప్రార్థించుచున్నాము.

అ. [illegible] మహాసభ
అధ్యక్షులు శ్రీయుత [illegible] రెడ్డి
బి. ఎ బి. ఎల్
ఉపాధ్యక్షులు శ్రీయుత కృష్ణస్వామి
స్వాగతాధ్యక్షులు
యస్. ఆర్ [illegible]

[illegible] మహిళాసభ

—


అఖిలభారత మహిళాసభయొక్క శాఖయగు గుజరాతు మహిళాసభవారు బాల్యవివాహములను దోషముగా [illegible] వివాహితులగు [illegible] రాసియుండ [illegible] సంఘటనము, [illegible] ప్రవర్తన [illegible] [illegible] పూర్వకముగా [illegible]

కావలెను

[illegible] కావలెను. జీతము నెల ౧ [illegible] ముగలు [illegible] వరకు సర్టిఫికెట్లతో [illegible] క్రింది అడ్రసుకు అర్జీ పెట్టవలెను:—

Othello pinto
C/o Leslie Gay & co
Station Road
Hyderabad Deccan

మంచితరుణము పోగొట్టుకొనకుడు



[illegible] మహారాజ ప్రసాదకదల్ మోటారు డ్రైవింగ్ అండ్ మెకానికల్ ఇన్స్టిట్యూటువారు ప్రకటించునదేమన [illegible] నవంబరు ౧౯౩౨ [illegible] కలకత్తానుండి వచ్చిన [illegible] మోటారు డ్రైవింగు మెకానికల్ విద్య [illegible] శిక్షింతురు మొదటి [illegible] ఉత్తీర్ణులైన [illegible] మోటారును ఇనాముగా ఇవ్వబడును

నవాబ్ [illegible] యార్ జంగు బహదరు, రాయబ [illegible], రాజా బహదరు [illegible] మిస్టర్ స్మిత్ పోలీసు [illegible] సికింద్రాబాదు, మిస్టర్ [illegible] రెడ్డి [illegible] జడ్జి [illegible], పనులు చక్కగా బోధించబడును, యథార్థమైన ఫీసు తీసుకొనబడును వివరములకు క్రింది విలాసమునకు [illegible] తెలిసికొనవచ్చును

ప్రొప్రైటర్సు [illegible] మోటారు డ్రైవింగ్ అండ్ మెకానికల్ ఇన్స్టిట్యూట్ [illegible], [illegible] లాల్ [illegible] బిల్డింగు, [illegible] బజారు, హైదరాబాదు

సన్‌లైఫు అస్యూరెన్సు కంపెనీ ఆఫు కనడా

ప్రజాసేవ యందలి సాహస కథనము

కనడాలో ౧౮౬౫ లో ఇన్‌కార్పొరేటు అయి ౧౮౭౧ లో ప్రారంభించినది

౧౯౩౧ లోని అభివృద్ధి			౬౦ ఏండ్ల అభివృద్ధి
అమలులోనుండు అస్యూరెన్సులు	...		రు. ౮,౩౫,౯౧,౧౫,౨౫
చెల్లించవలసిన క్రొత్త అస్యూరెన్సులు			,, ౧,౪౪,౬౪,౦౮,౮౧౭
మొత్తము ఆదాయము	..		,, ౫౩,౬౦,౮౮,౯౮౩
మొత్తము వ్యయము	..	...	,, ౩౯,౮౪,౮౫,౪౨౮
పాలసీదార్లకు ఇచ్చిన లాభములు (౧౯౩౧)	...	...	,, ౨౫,౦౯,౬౪,౯౪
ఈ అస్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు చెల్లించిన లాభములు		...	౧,౬౫ ౪౭,౫౨,౬౧౬
అధికము, సంబావ్యత, రిజర్వు	...	...	౫,౭౮,౫౧,౩౬
మొత్తము అప్పులు (చెల్లించిన కాపిటల్ స్టాకు కలసి)	..	...	౧,౬౫,౩౯,౧౧,౬౬౦
ఆస్తులు (౩౧ డిశంబరు ౧౯౩౧)	...	..	౧,౭౧,౧౭౯౩,౦౨౭
ఫండ్సు	...		౧,౬౩,౩౭,౨౦,౪౪౨
౩౧ జనవరి ౧౯౩౨ [illegible] మొత్తము చేరతింపబడినవారి కంత్యము నియ్యబడును			[illegible] పాలిసీదార్లకు డివిడెంటుగా అలాట్ చేయబడినవి,

కంపెనీకి బొంబాయి కలకత్తా డక్కా లాహోరు లక్నో మద్రాసు కొలంబో రంగూనులలో ఆఫీసులు గలవు.

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంట్లు కావలయును

అన్ని వివరములకు:—
ఎ కె హరన్
చీఫుఏజంటు 209 క్లబ్ స్ట్రీట్లు సికింద్రాబాదు

పిచ్చి, పక్షవాతము, దమ్ము మలేరియా బాలరోగములకు

[illegible]యం 8 నుండి 11 గంటలవరకు
సా॥ [illegible] 4 నుండి 7 గంటలవరకు

(అమోఘమైన చికిత్సలు)

విలాసము—వి జీ కేత్కర్
[illegible] ప్రాక్టీషనర్
[illegible]

దిసెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు,	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౭-౦-౦ అంతేగాక్కు మొన్న ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలసీలను క్రమముగా ఇవ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కష్టమర్లయొక్క అనుకూలముకొరకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **దిసెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

రెసిడెన్సీరోడు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు దక్కన్)

దిస్టార్ ఆఫ్ ఇండియా

ఐ: అండు జి: అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

ప్రస్తుతపు అవసరములను గురించి వాణిజ్యముగల అక్చువరి మ. రా. రా. శ్రీ. కె. బి. మాగన. ఎం. ఎ. ఎఫ్. ఐ. ఎ. గా రొసంగిన అభిప్రాయము.

"బాహ్యముగు కష్టక సముదాయములకును మధ్య కొసగతి జనులకును ఇన్షూరెన్సు ఆఫీసుల సహాయము గలుగజేయవలసిన ఇతరపద్ధతులకు నిస్సంశయము. ఇన్ష్యూరెన్సును గురించియు మరణము మొదలగు అనారోగ్యతలను గురించియు బోధపడవలసిన లేకుండా అవసరమైయున్నది. కాపున, డాక్టరు పరీక్ష లేక శాస్త్రీయమగు స్వల్పవ్యయ పద్ధతులతో విరివియగు ఇండస్ట్రియల్ ఇన్షూరెన్సు కంపెనీలు ఆచరణలోనికి తేవలసిన అవసరమున్నది"

స్టార్ పాలసియే ఆ అవసరములను పూర్తిజేయుచున్నది

ప్రస్తుతము అశాస్త్రీయముగా పనిచేయు చౌకవారు ఇన్షూరెన్సు కంపెనీలు అసంఖ్యాకముగా బయలుదేరి ప్రజలను మోసముచేయుచున్నవి. గణితశాస్త్రవేత్తల (అక్చువరి) యొక్క సహాయానుమతులు లేని యా కంపెనీల బారినుండి తప్పించుకొనుటకుగూడ, ప్రజలకు అవసరమైయున్నది.

గవర్న మెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఏజెన్సీ షరతులు మిగుల లాభదాయకములు

వివరములకు. **ఛీఫ్ సెక్రెటరి హనుమకొండ** వారి ఆఫీసుకు వ్రాయుడు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

కల్దారు సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	3½%
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	4%
హాలీ లేక కల్దారు కరెంటుఎక్కౌంట్లు (జనవరినుండి జూన్‌వరకు)	1½%
కల్దారు కరెంటు ఎక్కౌంట్లు (జూలైనుండి డిసెంబరువరకు)	½%

ఎక్కౌంట్లు ఒక్కరి పేరనే హాలీలోను కల్దారులోను తెరువవచ్చును.

ఫిక్సెడ్ డిపాజిట్లు తీసుకొనబడును

రేట్ల వివరములు. బ్యాంకునందు తెలుసుకొనవచ్చును.

బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

డి యస్. శాస్త్రి ఎం. ఏ. సర్ట్. ఎ. ఐ. బి. సెక్రటరి } ఎస్. ఎన్. విజయం ఏజంటు

అన్ని రకములయంత్రసామగ్రులు

బెల్టులు, చమురులు, మోటారులు, యిరుసపాకాన, గొట్టముల బందులు, మొదలగునవియు మరియు పాతయంత్రములు

నూనె యంత్రము, జిన్నింగు యంత్రము, ముద్రణాయంత్రము, మంచుగడ్డచేయు యంత్రము, యింజనులు, బాయిలర్లు, మొదలగునవి.

మాధరల జాబితాను అడుగుడు:—

ఇండస్ట్రియల్ ఇంజనీరింగుకో,
పైథూని. ట్రాంజంక్షన్ బొంబై నం. 3

The Industrial Engineering co,
pydhowni, Tram Junction Bombay No.3

భగవాన్ లాల్ నారాయణ్‌జీ అత్తరు వ్యాపారము
మర్లీ కమాన్ హైదరాబాదు

మావద్ద అన్ని విధములైన స్వదేశీ విదేశీ అత్తరులు తైలము అగరుబత్తీలు సుగంధద్రవ్యములు చాలాసరసముగ జత మొదలగునవి అమ్మబడును

ఖుబూలియతులు

అనుకూలమగు షరతులు

క్రొత్తపద్ధతులు, మొదలగు నిబంధనలతో యీగు చేసియున్నాము. ప్రతులు మిగులుటలేదు. అలస్యము చేసి దొరకనేరవు. ధరలు తగ్గించియున్నాము. ౧౦౦ కి రు ౨ లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు.

రాజమార్గము

• ఆరోగ్యభాగ్య ఐశ్వర్యములకు

ఆతంకనిగ్రహ మాత్రలు

దేహము, ఇనుమువలె దృఢముజేసి రక్తమును వర్ధింపజేయును. అజీర్ణమును హరించును. నరముల దౌర్బల్యమును మేదోవ్యాధిని తరింపజేయును.

౩౨ మాత్రలుగల డబ్బా ఒకటికి వెల ౧-౦-౦ ఇతర విశేషములకుగాను మావద్ద ఉచితముగనే పంపబడును.

కామశాస్త్రము

కొఱకు నేడే జాబువ్రాయుడు.

చిరునామా:—

ఆతంకనిగ్రహఫార్మసి,
26 బ్రాడ్వే మద్రాసు.

శ్రీకృష్ణాభవను హోటలు

ఆబిడ్‌బిల్డింగు హైదరాబాదు

ఇచ్చట మంచిభోజనము సకాలమునకు లభించును. ఇష్టమైన ఫలహారములు దొరకును. ప్రయాణీకులకు వసతులు గలవు. స్టేషనరీ సామానులు మొదలైనవి ఈచోట లభించును. కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

SreeKrishna Bhavan Hotel,

సమస్తనేత్రవ్యాధులకు తృప్తికరముగ గుదుర్చు


"లోటసుహనీ,,

Lotus Honey

యను నేత్రౌషధము ప్రకృతిరూపకమైనది. ఇది తామరపుష్పములనుండి గ్రహింపబడిన తేనె శస్త్రవైద్య మవసరము లేకయే కండ్ల పొరలను కోయును చెమత్కారమైనది నిశ్చితిగ సత్యంగాను లభముగ దీనినుపయోగించ వచ్చును. దృష్టిదోషములేని కన్నులకుపయోగించిన రాబోవు వ్యాధుల నుండి రక్షించును. నేత్రవాయువులు, దృష్టిలోపము, రేజీకటులు, కంటిపుయులు, కంటిపువ్వులు, కంటికూనలు, దృష్టిమాంద్యము, కంటికురుపులు, శ్వేతకామిల, కృష్ణకామిల, హరిద్రాకామిల, నరాసిరుకారుట, నొప్పి, కాంతిహీనములగుట, మొదలగు జాడ్యములకన్నిటికి వజ్రాయుధము.

ఇంగ్లీషు ఔషద విక్రయశాలలన్నిటిలో లభించును. నైజాము రాజ్యనాస్త్రవ్యులు శాకిర్యాము వక్కైన నీక్రింది వారల నేర్పరచి యున్నాము.

జె. ఫాస్టు. అండుకంపెని. సికింద్రాబాదు
J. Faust&co., Secunderab.d



మలబద్ధము తొలగిపోవును,
కడుపునకు బలమొసంగుటకును
దివ్యౌషదము

మలబద్ధము మీ ఆరోగ్యమును చెరుపును. తలనొప్పి, బలహీనత, జలుబు, అజీర్ణము మున్నగునవి కలిగించును. దీనిని పోగొట్టుకొనుటకు కాస్టొఫెన్ గియ్యని విరేచనాకారియగు చాక్లెట్ నుపయోగించుడు, ఇది అన్ని బాధల తొలగించు అన్నకోశమును. కార్జమును బాగుపరచును. విషపదార్థములను దేహమునుండి తొలగించును.

కాస్టొఫెన్ మెత్తదిగను, సురక్షితముగను, పనిచేయును అభ్యాసము లేకుండ జేయునట్టిది. ఇది వాడుటకు ఆహ్లాదకరముగను, చాక్లెటువలె రుచికరముగను, నుండును అన్ని ఔషధ విక్రయశాలలలో దొరకును. ౩ చాక్లెట్లుగల పాకెటు వెల ౨ అణాలు ౨౪ గల సీసాల వెల ఒక రూపాయి

కాస్టొఫెన్ మానుఫాక్చరింగ్ కంపెనీ (ఇండియా)
పోస్టుబాక్సు నం. ౮౮. కరాచీ
కెమిస్టులందరి వద్దదొరకును.

Castophene ManufacturingCo (Inbia)
P.O. B No. 88 KARACHI

ఎంపైరు ఆఫ్ ఇండియా లైఫుఅస్యూరెన్సుకంపెనీ లిమిటెడు

సం|| ౧౮౯౭ లో స్థాపితము

౧౯౩౮, మార్చి, తే ౧ దీకి ముందు క్లైములగు పాలసీలపైన పర్చడు ఇంటరిమ్ బోనసులు ఈ క్రిందివిధమున వృద్ధిచేయబడినవి.

యావజ్జీవితపు భీమాలైనచో	యండోమెంటు భీమాలైనచో
సంవత్సరమునకు	సంవత్సరమునకు
రూ ౧౦౦౦ లకు రూ ౧౮	రూ ౧౦౦౦ లకు రూ ౧౬

హెడాఫీసు
యంపైరాఫ్ యిండియా లైఫ్
బిల్డింగు బొంబాయి
Head Office
EMPIRE OF INDIA LIFE
Building Bombay

అలమ్ భారుచా
అండుకంపెని
మానేజర్లు
ALLAM BHARUCHA & Co
Managers

Apply fot prospectus to
ప్రాస్పెక్టసు మొదలగువివరములకు క్రింది చిరునామాకు వ్రాయుడు

వి. యన్. పురోహిత్
బ్రాంచి సెక్రటరి
V N PUROHIT
Branch Secretary
Residency Hyderabad Deccan

స్వదేశి స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశి కాగితములను స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిళ్లను, ప్రింటింగుఇంకులుమావద్దయెల్లప్పుడు స్టాకులో నుండును. వ్యాపారస్తులకు మాపుస్తకములపై కాంకేషనిచ్చి యిచ్చెదము. పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డర్లను జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో జరుపవలెను.

ది డెక్కన్ కమర్షియల్ బ్యూరో
(మద్రాసు పెన్సిళ్లకు ఏజంట్లు
గౌలిగూడ, హైదరాబాదు)

డొంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను
పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒక బుడ్డి వెల ౧ రూపాయి
పోస్టు ఖర్చులు ౫ అణాలు.
ఎల్ల చోటులందును దొరకును

K. T. DONGRE & Co.
GIRGAUM, BOMBAY

నకలు సందులను చూచి మోసపోకుడు



ఆసేతు
హిమాచల పర్యంతము
నలుబది సంవత్సరముల
విఖ్యాతిగాంచినది

నొప్పులకన్నింటికి
వజ్రాయుధమువంటి

గోలకొండ

హైద్రాబాదు ఏజంట్లు:—
గోవర్ధనదాసు, గోపాలదాసు, వర్తకులు, ఇసామియాబజారు హైద్రాబాదు దక్కను.

R... 5 RegNo-M.2185

STAMP

Printer and publisher by [illegible] Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.